ప్రజా ఆశ్వీరాద సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నార్కట్‌పల్లి : మండల కేంద్రం నుంచి ఎంపీపీ నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో తరలి వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కట్టంగూర్ : సభకు తరలివెళ్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

కట్టంగూర్, నవంబర్ 20 : నకిరేకల్ పట్టణంలో సోమవారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఊట్కూరు ఏడుకొండలు, జడ్పీటీసీ తరాల బలరాములు ఆధ్వర్యంలో అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు మండల కేంద్రంలో ర్యాలీగా వచ్చారు. అనంతరం లారీలు, డీసీఎంలు, ఇతర వాహనాల్లో నకిరేకల్‌కు వెళ్లారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, సర్పంచులు, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు గుర్రం సైదులు, పాలడుగు హరికృష్ణ, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

చిట్యాల నుంచి..

చిట్యాల : మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, భారీ ఎత్తున తరలివెళ్లారు. లారీలు, డీసీఎంలు వ్యక్తిగత వాహనాల్లో ప్రజలు తరలారు. నకిరేకల్ తరలిన వారిలో ఎంపీపీ కొలను సునీతావెంకటేశ్, జడ్పీటీసీ సుంకరి ధనమ్మాయాదగిరి, బీఆర్ఎస్ మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు ఆవుల అయిలయ్య, కల్లూరి మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, బీఆర్ఎస్ చిట్యాల మున్సిపాలిటీ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ రుద్రారం భిక్షపతి, చిట్యాల వైస్ చైర్మన్ మెండె సైదులు, నాయకులు కర్నాటి ఉప్పలవెంకట్‌రెడ్డి, శేపూరి రవీందర్, కూనూరు సంజయ్‌దాసు, గుండెబోయిన సైదులు, పల్లపు బుద్ధుడు, గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు ఉన్నారు .

నార్కట్‌పల్లి నుంచి..

నార్కట్‌పల్లి : నకిరేకల్‌లో సోమవారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభకు ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మండల కార్యకర్తలు నాయకులు, ప్రజా ప్రతినిధులు తరలి వెళ్లారు. జై కేసీఆర్,అంటూ నినాదాలు చేస్తూ డీసీఎంలలో తరలి వెళ్లారు.

కేతేపల్లి నుంచి..

కేతేపల్లి : ప్రజాశీర్వాద సభకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల నుంచి డీసీఎం వాహనాలు, ఆటోలు, బైక్‌లపై తరలివెళ్లారు.సభకు వెళ్లిన వారిలో పార్టీ మండలాధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మారం వెంకట్‌రెడ్డి, చిముట వెంకన్నయాదవ్, జడ్పీటీసీ బొప్పని స్వర్ణలత, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, నాయకులు బి.శ్రీనివాస్‌యాదవ్, చల్ల కృష్ణారెడ్డి, బచ్చు జానకీరాములు, గోలి వేణుమాధవరెడ్డి, బంటు మహేందర్, డి.సుధాకర్, కె.సైదులుగౌడ్ ఉన్నారు.

చిట్యాల నుంచి సీఎం కేసీఆర్ సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

నార్కట్‌పల్లి : చెర్వుగట్టు నుంచి తరలివెళ్తున్న ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు

నకిరేకల్‌లో సభ వద్దకు తరలివస్తున్న ప్రజలు

నకిరేకల్‌లో ప్రజాఆశీర్వాద సభకు హాజరైన యువకులు

నకిరేకల్ సభకు బైక్‌పై వస్తున్న యువకులు

నకిరేకల్ సభకు ప్రాంగ ణానికి చేరుకుంటున్న యువతులు

సభలో సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని వీడియో తీస్తున్న మహిళ

సభా ప్రాంగణం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

హైవే పై రెండు గంటల పాటు ట్రాఫిక్ జామ్..

- స్వయంగా క్లియర్ చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి

ట్రాఫిక్ క్లియర్ చేసి బైక్ వస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్, నవంబర్ 20 : ఒక పక్క సీఎం కేసీఆర్ వచ్చే సమయం.. మరో పక్క ట్రాఫిక్ జామ్‌లో నిలిచిన పోయిన ప్రజలు ఏం చేయాలో తెలియని పరిస్థితి. ఈ విషయాన్ని పార్టీ శ్రేణుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అక్కడికి వెళ్లి స్వయంగా ట్రాఫిక్‌ను క్లియర్ చేసి జనాన్ని సభా ప్రాంగణానికి పంపించారు. ప్రజా ఆశీర్వాద సభకు రామన్నపేట, చిట్యాల, నార్కట్‌పల్లి, కట్టంగూర్ మండలాల నుంచి వేలాదిగా ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు వాహనాల్లో సభకు వస్తుండడంతో నకిరేకల్ బైపాస్ వద్ద హైవేపై 2 గంటల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బైపాస్‌కు చేరుకొని స్వయంగా దగ్గరుండి ట్రాఫిక్‌ను క్లియర్ చేసి ప్రజలను సభాప్రాంగణానికి పంపించారు. అనంతరం సీఎం కేసీఆర్ వచ్చేందుకు 20 నిముషాల ముందు సభాప్రాంగాణానికి చేరుకోవడం విశేషం.

బీఆర్ఎస్‌లో చేరికలు

గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న కేశవరాజు

నకిరేకల్, నవంబర్ 20 : మండలంలోని పాలెం గ్రామ 7వ వార్డు సభ్యుడు కోరె గీతారాణి, రామకృష్ణతో పాటు పలువురు సోమవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు వారికి బీఆర్ఎస్ మండల ప్రధా న కార్యదర్శి నోముల కేశవరాజు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు ఖాసీంఖాన్, సర్పంచ్ ఏకుల కవితా విజయ్, గ్రామశాఖ అధ్యక్షుడు నోముల తేజ్‌కుమార్, మాజీ ఎంపీటీసీ నాగెల్లి వెంకటయ్య, మాచర్ల స్వామి, సీనియర్ నాయకులు నోముల పాండు, గుండగోని నాగరాజు, దేశోజు అంజయ్య, కొండ భద్రయ్య, కల్లెపల్లి శ్రీనివాస్, బొబ్బలి కిరణ్, గోవర్ధన్, భాగ్యరాజు, నాగయ్య, యాదగిరి, రామచంద్రు, కోటయ్య, మురళి, నోముల పద్మ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను మరోసారి గెలిపించాలి

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్న

శాలిగౌరారం: ఆకారంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వెంకన్నగౌడ్

శాలిగౌరారం, నవంబర్ 20 : తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను మరోమారు గెలిపించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్న గౌడ్, ఎంపీటీసీ వలిశెట్టి చంద్రకళాదశరథ మండలంలోని ఆకారం గ్రామంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బైరు నాగరాజుగౌడ్, అక్కెనపెల్లి లింగయ్య, భిక్షపతి, పొడిచేటి గోపి, సుమన్, విజయ్, అయితగోని సత్తయ్య, అనిల్, దార అశోక్, శ్రీశైలం, గద్దపాటి సైదులు, లెనిన్, నాగరాజు, జాని పాల్గొన్నారు. అలాగే ఆకారం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నుంచి 3 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

విజేతలకు బహుమతుల పంపిణీ

చిట్యాల, నవంబర్ 21 : బాలల దినోత్సవం సందర్భంగా మండలంలోని గుండ్రాంపల్లి జడ్పీ హెచ్ఎస్‌లో జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు సంస్థ ప్రతినిధులు సోమవారం బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మేనేజర్ నాగేశ్వర్‌రావు, టోల్ మేనేజర్ సంతోష్, నాగకృష్ణ, రామ కృష్ణ, ఫౌండేషన్ ప్రొగ్రాం ఎగ్జిక్యూటివ్ నరేశ్, హెచ్ఎం అంజిరెడ్డి పాల్గొన్నారు.